మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
బుధవారం 5 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# క్షయ వ్యాధి పరీక్షల సంఖ్యను పెంచాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** క్షయవ్యాధి పరీక్షల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబి రోగులకు చేయూతనివ్వడం, టీబిపై అవగాహన కల్పించడం. 100 రోజుల (నిక్షయ్ శిబిరం) టి.బి. ను ముందుగా గుర్తించుటకు అవసరమైన

మిగతా 2లో

# మీ కాళ్లు మొక్కుతా సారూ..

# మా ఇళ్లు కూల్చొద్దు..







- పోలీసుల బలగాల నడుమ బైపాస్ రోడ్డు నిర్మాణ కోసం ఇండ్లును కూల్చివేత
- ఉదయం 6 గంటల నుంచి జిల్లా కూల్చివేత
- బాధితుల గోడును వినిపించుకోకుండా ఇండ్లను నేలమట్టం చేసిన అధికారులు
- ఇటు చారకొండ టు మర్రిపల్లిలో రెండు వైపులా నుంచి ఒకే సమయంలో ఇండ్లను కూల్చివేత
- ప్రస్తుతం ఉన్న రోడ్డునే విస్తరించాలని అధికారులను వేడుకుంటున్న ఇండ్ల బాధితులు

**చారకొండ, మేజర్‌న్యూస్:** జడ్చర్ల-కోదాడ 167వ జాతీయ రహదారిలో భాగంగా చారకొండ నుంచి మర్రిపల్లి వరకు 2 కిలో మీటర్ల మేర నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డు పనులకు మంగళవారం కల్వకుర్తి డీఎస్పీ వెంటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనుల ఆధ్వర్యలో పోలీసు బలగాల నడుమ పేదలు కష్టపడి కాయకష్టం చేసి కట్టుకున్న ఇండ్లను ఎక్కవేటర్లతో నేల మట్టం చేశారు. ప్రస్థుతం ఉన్న రోడ్డునే విస్తరించాలని ఎన్నోసార్లు బాధితులు, ప్రజలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన అధికారులు పట్టించుకోలేదు. బైపాస్ రోడ్డు నిర్మాణంలో 20 ఇళ్లతో పాటు మర్రిపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రహారీ, వ్యవసాయభూములు, ఖాళీ ప్లాట్లు పోతున్నాయి. ఏళ్ల తరువాత తమకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా హాఠత్తుగా పోలీసుల బలగాలతో అధికారులు వచ్చి తమ ఇళ్లను కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇళ్లను కళ్లముందే కూల్చి వేయడంతో కన్నీరు మున్నీరు అయ్యారు. తన ఇంటిని కూల్చొద్దని బాధితురాలు గిరిజమ్మతో పాటు ఆమె ఇద్దరు కూతుళ్లు అడ్డుపడడంతో పోలీసులు అరెస్టుచేసి పోలీస్ వ్యానులో ఎక్కించి

మిగతా 2లో

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది

# రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

- క్యాన్సర్ నివారణ కోసం వైద్య సిబ్బంది కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఆస్పత్రిలోని అసంక్రమిత వ్యాధుల నివారణ (ఎన్‌సిడి) విభాగాన్ని సందర్శించి పరిశీలించారు. అసంక్రమిత వ్యాధులపై రోగులకు అందిస్తున్న సేవలను గురించి తెలుసుకున్నారు. క్యాన్సర్, బిపి, షుగర్ రోగులకు అందిస్తున్న చికిత్సలపై ఆరా తీశారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ బారిన పడి చికిత్స పొంది కోలుకున్న మహిళ సైదమ్మను కలెక్టర్ సన్మానించి, అభినందించారు. అదేవిధంగా, క్యాన్సర్ నివారణ కోసం కృషి చేస్తున్న సిబ్బంది, నర్సులను,

మిగతా 2లో

# స్వామి పాదాలను తాకిన కిరణాలు

- ఏడవ శతాబ్దంలో వెలసిన సూర్యనారాయణ స్వామి ఆలయం
- తుంగభద్ర నది వెలసిన ఆలయం
- రాయలసీమ నుండి తెలంగాణలోకి వెళ్లే వారు దాన్యపు గింజలను తరలించేవారు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** 7వ శతాబ్దంలోని చాళుక్యలలో పులకేశి రెండవ మహారాజు ఆయన పర్యటనలో భాగంగా పుల్లూరు లోని సూర్యనారాయణ స్వామి గుడి వెలసింది. జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల పరిది లోని పుల్లూరు గ్రామం అతి పురాతన గ్రామాలలో ఒకటి. ఆనాడు పూల ఊరు గా పిలువబడుతూ నేడు పుల్లూరు గా పిలువబడుతుంది. తుంగభద్ర నదీ ఒడ్డున ఈ గ్రామం అతి ప్రాచీన కాలం నుండి విరాజిల్లుతున్నది. తుంగభద్రమ్మ అవిర్భావ ప్రాంతం నుండి 64 స్నానపుఘట్టాలలో ఇది ఒకటి కావడం విశేషం. రాయలసీమ నుండి తెలంగాణ ప్రాంతంలోనికి వెళ్ళేవారు ధాన్యపు గింజలను తరలించేవారు ఇదే గ్రామపు గుండా ప్రవేశించాలి అట్టి వారంతా ఇక్కడ సుంకం చెల్లించే వారు. సుంకం చెల్లింపు విశయంలో రాయలసీమ ప్రాంతంలోని నిడదవోలు (నేడు నిడ్జూరు) నవాబులతో గద్వాల సోమనాద్రికి మద్య భీకర యుద్దమే జరిగిందని చరిత్ర చెపుతుంది. తెలంగాణలో ఎంతో చారిత్రతక ప్రాధాన్యం గల 'ఆదిత్యుని ఆలయం' ఒకటి జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం పరిది లోని పుల్లూరు గ్రామంలో ఉందన్న సంగతి చాలామందికి తెలియదు.

మిగతా 2లో

## మా ఇళ్లు కూల్చొద్దు..

(మొదటిపేజీ తరువాయి)



వెల్దండ పోలీస్టేషన్‌కు తరలించిన అనంతరం ఆమె ఇంటిని కూల్చి వేశారు. బాధిత కుటుంబాల ఇళ్లలోని సమాన్లను పీఏసీఎస్ గోదాం, రైతు వేదికలకు తరలించారు. దీంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో రోడ్డు పాలు అయ్యారు. ప్రభుత్వం తమకు ప్రత్యామ్మయం చూపకుండానే ఇళ్లను కూల్చి వేయడం ఎంత వరకు సమంజనం అని మండిపడ్డారు. బాదితురాలు యాదమ్మ ఇళ్లును కూల్చి వేస్తున్న సమయంలో స్పృహతప్పి కింద పడిపోవడంతో వెంటనే వైద్యసిబ్బంది వచ్చి చికిత్స చేశారు. తమకు ఇచ్చిన నష్టపరిహారంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కడ కూడా ఇంటిజాగ కూడా దాని పరిస్థితి ఏర్పడిందని బాదితులు ఆరోపిస్తున్నారు. ఉద్రికత్త నడుమ అధికారులు బాదితుల ఇళ్ల కూల్చివేతను పూర్తి చేశారు. కూల్చివేత సమయంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ శంషోద్దీన్ లు ముగ్గురు సీఐలు, 12 మంది ఎస్ఐలు, 145 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. కూల్చివేత కార్యక్రమంలో తహసీల్దార్ సునిత, ఎంపీడీవో ఇసాక్ హుసేన్, మండల వైద్యాధికారి డాక్టర్ మంజుభార్గవి, నేషనల్ హైవే డీఈఈ రమేష్ ఆర్అండ్ బీ ఏఈఈ కరుణాకర్, విద్యుత్ ఏఈ జానకిరాంనాయక్, డిప్యూటి తహసీల్దార్ విద్యాధరిరెడ్డి, సినియర్ అసిస్టెంట్ శ్రీను. ఆర్ఐ భరత్, కల్వకుర్తి డివిజన్ ఆర్ఐలు, జూనియర్ అసిసెంటంట్లు, ఫైర్ సిబ్బంది. మెడికల్ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల సద్వినియోగంతోనే మెరుగైన సమాజం
## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వి రజని




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** చట్టాల సద్వినియోగంతోనే మెరుగైన సమాజం రూపు దిద్దుకుంటుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు మంగళవారం వనపర్తి మండలం పెద్దగూడెం మహాత్మా జ్యోతిబాపూలే మహిళా గురుకుల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు మహిళల కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయి వాటిని ఉపయోగించుకొని పురోగమించాలని సూచించారు గృహహింస నిరోధక చట్టం బాల్యవివాహాల నిరోధం వరకట్న నిషేధం తదితర చట్టాలు ఉన్నాయి అని వాటిపై అవగాహన పెంపొందించుకోవాలి అని వివరించారు మైనర్ పిల్లలకు బాల్య వివాహాలు చేసిన వారికి శిక్షలు తప్పవు అన్నారు లోక్అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో పలు వర్గాల నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తున్నారు అని అవసరమైన వారు మీ సేవలను ఉపయోగించు కోవాలని చెప్పారు సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ఈ నేరాల పట్ల పౌరులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని ఈ సందర్భంగా పని ప్రదేశాలలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని వివరించారు ఈ కమిటీలలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు మహిళల కోసం ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఈ సదస్సులో సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ డి కృష్ణయ్య కళాశాల నిర్వాహకురాలు స్వాతి విద్యార్థులు సిబ్బంది లోక్అదాలత్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## స్వామి పాదాలను తాకిన కిరణాలు

(మొదటిపేజీ తరువాయి)

పుల్లూరుగ్రామంలో రథసప్తమి వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా జరుగుతున్నాయి. వేళాదిగా భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారు. కొన్ని వేల సంత్సరాల క్రితం ఇక్కడ సూర్యనారాయణ స్వామి వెలిసింది. ఈఆలయంలో లేలేత సూర్యకిరణాలు సూర్యనారాయణ స్వామి పాదాలను తాకనున్నండటం ఇక్కడి ప్రత్యేకం. ఈ సమయంలో స్వామిని దర్శించుకుంటే ఏడాదంతా బాగా జరుగుతుందని భక్తుల నమ్మకం. ఆలయంలోని అద్భుత దృశ్యం చూసి, స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ కట్టుతారు. ఈ లేత కిరణాలు పడడం వల్ల మనిషి యొక్క రోగ ,శోక ,దారిద్రాయ నివారణ జరుగుతుందని గతంలో వైద్యులు తెలిపినట్లు ఆలయం యొక్క యోగ క్షేమాలు చూసుకుంటున్న అయ్య తెలిపారు. సూర్యనారాయణ స్వామి పట్ల అనేకమంది భక్తులు ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటిస్తారు. స్వామి వారి దర్శనానికి మన రాష్ట్రం నుండే కాక ఆంద్ర ప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. సమైక్యాంధ్ర రాష్ట్రము లో అభివృద్ధి కి నోచుకోక వెనుకబడి వున్నది. ఇప్పటికైనా మన తెలంగాణ రాష్ట్రము లో పుల్లూరు లోని సూర్యనారాయణ స్వామి గుడి అభివృద్ధి జరుగుతుంది అని ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# పండ్ల దుకాణంలో దొంగతనంకి వచ్చాడని హత్య -డీఎస్పీ ఎన్ లింగయ్య






**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలో బస్టాండ్ పక్కనే ఉన్న జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వద్ద నిన్న సోమవారం రోజు జరిగిన హత్య సంఘటన కలకలం రేపింది హత్యకు సంబంధించిన ఐదుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగింది. టౌన్ పోలీస్ వారు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లో కేసు చేదించి నిందుతులను అరెస్టు చేయడం జరిగిందని డీఎస్పీ నల్లపు లింగయ్య పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు వెల్లడించారు. రాజస్థాన్ రాష్ట్రం భరత్ పూర్ జిల్లా, బయాన తాలూకా శీతల్పుర గ్రామానికి చెందిన వ్యక్తి తాను మరియు తన యొక్క బామ్మర్ది విక్రమ్ సింగ్ మరియు తనకు తోటి అల్లుడగు కారు అను ముగ్గురు నాలుగు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కొరకు తెలంగాణకు వచ్చి మహబూబ్ నగర్ లో ఉండి టైల్స్ పని చేసుకుంటూ జీవించేవారు. అందులో పిర్యాది మహబూబ్ నగర్ లో వుండగా మిగతా ఇద్దరు నారాయణపేట లో వుంటున్నారు. నిన్న ఉదయం 9 గంటలకు నారాయణపేట నుంచి తమ్ముడు వరస అయిన కారు అనే వ్యక్తి ఫోన్ చేసి విక్రమ్ సింగ్ చనిపోయినాడు అని తెలిపినాడు. ఇట్టి విషయం లో మృతుడైనటువంటి విక్రమ్ సింగ్ బస్టాండ్ నుంచి వెళ్తుండగా కొంతమంది పండ్ల వ్యాపారం చేసుకునే వ్యక్తులు మాదం బాలరాజు చింత గోపి దాసరి రాజు గుర్మిట్కల్ నరేష్ ఎం.డి రఫీ ఈ ఐదుగురు వ్యక్తులు తన యొక్క బామ్మర్ది ని ఏదో అనుమానంతో కాలేజీ గ్రౌండ్లోకి తీసుకువెళ్లి కొట్టి చంప వేసినారని పోలీసు లకు ఫిర్యాదు చేయడం జరిగింది ఇట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు కేసు ను సిఐ శివ శంకర్ ఆధ్వర్యంలో క్రైమ్ పోలీసులు చేదించి మంగళవారం రోజు సత్యనరాయణ చౌరస్తా లో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొన్నారు. నారాయణపేట పట్టణానికి చెందిన గోపి పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. ఇట్టి గోపి వద్ద కొంతమంది పిల్లలు పని చేస్తుంటారు. గోపి తన యొక్క పండ్ల వ్యాపారం అయిపోయిన తర్వాత రాత్రి సమయంలో తన పండ్లను జూనియర్ కాలేజీ గ్రౌండ్ కి పోయే దారిలో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ గేటు సందులో రోజు పండ్లను భద్రపరుస్తాడు. అట్టి క్రమంలో కొన్నిసార్లు తన పండ్లను ఎవరో దొంగిలించినట్టుగా గమనించినాడు. అట్టి దాని గురించి అతని స్నేహితుడైన పెయింటింగ్ పనిచేసే బాలరాజు కూడా గమనించి ఇట్టి విషయాన్ని ధ్రువీకరించినాడు, తర్వాత గోపి వద్ద పనిచేసే రాజు, నరేష్ రఫీలు కలిసి ఈసారి అతను మళ్లీ దొంగతనానికి వస్తే, పట్టుకొని ఎలా అయినా కొట్టి చంపి ఎక్కడన్నా పడివేయాలి అనుకున్నారు. ఇలా చేస్తే ఎవరు కుడా మళ్ళి దొంగతనానికి రారు దొంగతనం చెయ్యాలన్నా భయపడతారు అని పథకం వేసుకున్నారు. పథకంలో భాగంగా ఎవరైనా వస్తే కొట్టడానికి అనుకూలంగా ఐరన్ రాడ్, ప్లాస్టిక్ పైపులు కొన్ని, వాటిని వీరు పండ్లు దాచే స్థలంలోనే దాచిపెట్టుకున్నారు. ఆ క్రమంలో నిన్న సోమవారం రోజున తెల్లవారుజామున మృతుడు వీరు పళ్ళు దాచి ఉంచిన ప్రదేశం వద్ద ఉండడం గమనించిన బాలరాజు, వెంటనే ఫోన్లో రాజుకు మరియు గోపికి సమాచారం అందించగా వారు నరేష్ మరియు రఫీలకు సమాచారం ఇచ్చినారు. అందరూ కలిసి అందాజా నాలుగు గంటల సమయంలో వీరు పండ్లు దాచే ప్రదేశం వద్దకు చేరుకొని మృతున్ని అందరూ కలిసి కొట్టగా మృతుడు అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు, తర్వాత మళ్లీ ఎక్కడ లేస్తాడని అతన్ని అక్కడే ఉన్న కిరాణా షాప్ ముందు పడుకోబెట్టినట్లు తెలిపారు. ఉదయం వరకు మృతుడు లేవకపోవడంతో అతని చనిపోయినట్లుగా భావించి ముందే వేసుకున్న పథకం ప్రకారం గోపి ఒక ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ ఎవరో గుర్తుతెలియని వ్యక్తి తాగి పడి ఉన్నాడు అని చేర్పించినాడు. కానీ అతను అప్పటికే చనిపోయినట్లుగా డాక్టర్లు నిర్ధరించంతో భయపడిన గోపి మిగతా నలుగురు అక్కడి నుంచి పారి పోయినారు. కేసు అయినదని విషయం తెలిసి మంగళవారం రోజు పట్టణంలో సత్యనారాయణ చౌరస్తా ఉండగా పై ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడమైంది. వారి వద్ద నుండి మృతుని చంపడానికి ఉపయోగించిన ఐరన్ పైపు ప్లాస్టిక్ పైపు మరియు కట్టెలను, వారి వద్ద నుండి నేరం చేసేటప్పుడు వారు మాట్లాడిన ఐదు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. కేసు చేదించిన అధికారులు, సిబంది సిఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పిసి లు రాములు, లింగమూర్తి, ఆంజనేయులు లను డీఎస్పీ అభినందించినారు.

# కనుల పండుగగా గట్టు తిమ్మప్ప రథోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్వార్ గ్రామ శివారులో గుట్టలపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గట్టు తిమ్మప్ప బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం మధ్వార్ గ్రామం, వివిధ గ్రామాల నుండి గట్టు తిమ్మప్ప దేవాలయం వరకు భక్తులు భారీ సంఖ్యలో గట్టు తిమ్మప్ప దేవాలయం దగ్గరకు చేరుకొని మధ్యాహ్నం 12 గంటలకు శ్రీలక్ష్మి వెంకటేశ్వర కళ్యాణం నిర్వహించి అనంతరం భక్తులు గోవింద నామస్మరాలతో ఒక్క పొద్దులు ఉంటూ జ్యోతులతో, నైవేద్యాలతో, భక్తులు తమ మొక్కులు సమర్పించుకున్నారు. సాయంత్రం దాండియా కార్యక్రమాలు భజనలు కోలాటాలు ఆడుతూ ఆలయం దగ్గర కొండపైన ఉన్న గట్టు తిమ్మప్ప స్వామి వారికి కిందికి తీసుకొచ్చి ఆలయ అర్చకులు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల గోవింద నామ స్మరణలతో గట్టు తిమ్మప్ప కొండలు మారుమోగాయి.అలాగే వివేకానంద యూత్ వారి ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా కార్యక్రమం రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ఎస్సై వై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు.ఆలయ ధర్మకర్త వైష్ణవం సురేందర్, ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు, సంతోష రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ, వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఇందిరా రాములు, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, గంజి గోవిందప్ప వడ్ల సత్యనారాయణ డాక్టర్ ఆశప్ప బొంబాయి శంకరప్ప వడ్ల బాలరాజు మల్లేపల్లి సత్యప్ప కమ్మరి బ్రహ్మయ్య బుడబోయి కిష్టప్ప బాట విశ్వనాథ్ పృట సౌరప్ప కురువ వెంకటరమణ ఎర్రం కోళ్ల లక్ష్మయ్య ఎర్ర తాయప్ప కర్నే చిన్నయ్య హరికేరి సౌరప్ప గణపురం వెంకటప్ప గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఫీల్డ్ అసిస్టెంట్ కర్ని శ్రీనివాసులు బుడబోయి బాలు వీ నర్సింలు గుడిసె రాజు వివిధ గ్రామాల ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పరీక్షల సంఖ్యను పెంచాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎక్స్‌రేలను పెంచాలని, ఎన్.టి.ఈ.పి. సిబ్బంది వీలైనంత ఎక్కువ మంది ప్రజలకు పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని, టి.బి. వ్యాధి ఉన్నట్లు రోగులకు పరీక్షించే ఎక్స్ రే మరియు ఎన్.ఎ.ఎ.టి. పరీక్షల సంఖ్య జిల్లాలో చాలా తక్కువగా వుందని రాష్ట్ర కమిషనర్ ద్వారా వచ్చిన లేఖలో వుందని కలెక్టర్ తెలిపారు. అందుకు నీక్షయ్ పోర్టల్ లో సమస్యలు ఉన్నాయని అందుకే డేటా అప్లోడ్ చేయడానికి ఆలస్యం అయిందని, ఈ సమస్యను పరిష్కరించుకుని త్వరితగతిన పూర్తి చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కృష్ణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె. కృష్ణ , డి ఐ ఓ డాక్టర్ పద్మ , ఎన్ సి డి డాక్టర్ భాస్కర్ నాయక్ , డబ్లు హెచ్ ఓ డాక్టర్ బ్లెస్సీ, డి.గోపాలకృష్ణ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)






వైద్యాధికారులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. అనంతరం కలెక్టర్ ఆస్పత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో స్వయంగా మాట్లాడుతూ వైద్యులు సమయానికి అందుబాటులో ఉంటున్నారా లేదా, సక్రమంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఆస్పత్రిలో ఉన్న ఫార్మసీ స్టోరును సంద ర్శించిన కలెక్టర్ వైద్యులు రాసి ఇచ్చిన చీటీలను తీసుకుని ఫార్మసీ స్టోర్ సిబ్బంది మందులు ఈ సరిగ్గా ఇస్తున్నారా లేదా అనేది పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు అన్ని మందులు ఇక్కడే ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఆస్పత్రిలో అడ్మిట్ అయిన రోగుల వార్డులోకి వెళ్లివారికి మెరుగైన సేవలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులతో మాట్లాడు తూ ఏ సమయానికి వస్తున్నారు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత డ్యూటీ డాక్టర్స్‌రూమ్‌ని సందర్శించి, బయోమెట్రిక్ యంత్రాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా రి శ్రీనివాసులు, సూప రిండెంట్ రంగారావు, ఎన్ సి డి వైద్యులు రామచంద్ర, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా పళ్ళ పంపిణీ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం




**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని జిల్లా ప్రభుత్వహాస్పిటల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ ఆసుపత్రిలో గల క్యాన్సర్ రోగులకు పళ్ళను పంపిణీ చేసి వారికి పలు సూచనలు అందించారు అనంతరం శ్రీ సాయి జూనియర్ కళాశాలలో స్త్రీ వైద్యనిపుణుల బృందం వివిధ రకాల క్యాన్సర్ల పట్ల విద్యార్థినులకు తగు సూచనలు,సలహాలు అందిస్తుక్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు ఈ కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై. మల్లికార్జున్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. ప్రసాద్ శెట్టి, కోశాధికారి డాక్టర్ గీత, డాక్టర్ ఆదిత్య గౌడ్,డాక్టర్ పద్మకళ,డాక్టర్ దీపికా శెట్టి,డాక్టర్ సౌజన్య, డాక్టర్ అక్షిత, డాక్టర్ యామిని తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని కళాశాల యాజమాన్యం వైద్యులను సన్మానించారు .

## స్పీడ్ బ్రేకర్స్ వేయాలనీ కమిషనర్‌కు వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మెజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలోని దూల్ పేట్ అంబా భవాని ఆలయం ముందు స్పీడ్ బ్రేకర్స్ వేయాలనీ మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ ఆధ్వర్యంలో ఎస్ఎస్కే సమాజ్ పెద్దలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేకసందు గొందులు ఉన్నాయని స్పీడ్ బ్రేకర్స్ లేక చిన్నపిల్లలు, వాహన దారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రమాదాల నివారణకు వెంటనే స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

## కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలను పరిష్కరిస్తా : భీష్మ ఫౌండేషన్ రాజ్ కుమార్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని కోటకొండ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను తనవంతుగా పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు భీష్మ ఫౌండేషన్ రాజ్ కుమార్ మంగళవారం రోజు కోటకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సమస్యలు తెలుసుకొని మరుగుదొడ్లు వాటర్ విద్యుత్ లాంటి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ శైలజ. డాక్టర్ ప్రతిభా భారతి. ఎంపీహెచ్ ఈఓ అశోక్ కుమార్ వైద్య సిబ్బంది ఈ సందర్భంగా రాజ్ కుమార్ శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఫార్మసిస్ట్ వెంకటేష్ ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్అండ్ డ్రైవ్ లో వ్యక్తికి జైలు శిక్ష



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల బచ్చన్న మద్యం తాగి బైక్ నడిపినందుకుగానూ మూడు రోజులు జైలు శిక్ష విధించినట్లు,ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఎస్ఐ కథనం మేరకు బచ్చన్న మద్యం తాగి బైకు నడుపుతుండగా పోలీసుల తనిఖీలో పట్టుబడగా,మంగళవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శశిధర్ ఎదుట ప్రవేశపెట్టగా, రూ.5వేల జరిమానా, 2రోజులు జైలు శిక్ష విధించగా, బచ్చన్న రూ.5వేల జరిమానా కట్టనందున మూడు రోజులు జైలు శిక్ష విధించినట్లు వివరించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ ఖలీల్



**కృష్ణ మేజర్ న్యూస్ :** పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన పరిశీలకులు, మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ ఖలీల్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి నిజాముద్దీన్ తో కలిసి మండల స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనం, వంట గదుల పరిశుభ్రతను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంట చేసే నిర్వాహకులు వంట గదుల పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటించి, పరిశుభ్రమైన వంట పాత్రలలో మధ్యాహ్న భోజనం వండాలన్నారు. మెనూ ప్రకారం తాజా కూరగాయలతో విద్యార్థులకు భోజనం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. స్వచ్ఛమైన ,వంట పదార్థాలు ఉపయోగించి మధ్యాహ్న భోజనం రుచిగా వండాలని వంట నిర్వాహకులకు సూచనలు ,సలహాలు చేశారు. మధ్యాహ్న భోజనాన్ని ప్రతిరోజు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. వంటగదులో భద్రపరిచిన బియ్యం, ఆహార ధాన్యాల నాణ్యతలు, పలు రికార్డ్,రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.తాయప్ప, సిఆర్పీ అమిన్ రెడ్డి, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో మంగళవారం ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు నివారణ పద్ధతులు అనే అంశంపై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి డి. ఇందిరా సీనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ ,భారత శ్రేయస్సు యువత మీద ఆధారపడి ఉంది కాబట్టి సమాజానికి క్యాన్సర్ మీద అవగాహన కల్పించి దాని యొక్క నివారణకు కృషి చేయగల సామర్థ్యం నేటి యువతలో ఉంది అంటూ తొలి దశలోనే క్యాన్సర్ను గుర్తిస్తే దాన్ని జయించవచ్చని ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండి దానిని తరిమి కొడదామని విద్యార్థినులకు పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ,ఆరోగ్య అవగాహన మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ఈ విలక్షణమైన అవగాహన కార్యక్రమం జరుపుకుంటారు .క్యాన్సర్ నివారణ, ముందస్తుగా గుర్తించడం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులు మరియు సిబ్బందికి తెలియజేయడం ఈ కార్యక్రమం ఉద్దేశం అంటూ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన డాక్టర్ బిళ్ళ కంటి రాజ్ కుమార్ మాట్లాడుతూ ,క్యాన్సర్ రావడానికి గల ముఖ్య కారణాలను, క్యాన్సర్ లోని రకాలను, ముఖ్యంగా మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్ గుర్తించి వ్యాప్తిని మరియు నివారణ చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, వాసంతి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో అంబటిపల్లి విద్యార్థినుల ప్రతిభ




**లింగాల, మేజర్ న్యూస్:** వెన్ను తట్టి ప్రోత్సహించాలే గాని ఏ రంగంలోనైనా రాణిస్తామని నిరూపించారు నల్లమల అటవీ ప్రాంతంలోని మండల పరిధిలోగల అంబటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు. రాష్ట్రస్థాయి కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ లో ఇద్దరు బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరుచుతూ బంగారు, వెండి పథకాలను సాధించి సత్తా చాటడం పట్ల పలువురు మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కటాస్ విభాగంలో అంబటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని మహేశ్వరి తమ ప్రావీణ్యాన్ని కనబరుచుతూ బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ఆరవ తరగతి విద్యార్థిని భార్గవి రాణించి వెండి పతకాన్ని సాధించింది. విద్యార్థిలలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ఆత్మ రక్షణ క్రీడగా ప్రసిద్ధి చెందిన కరాటే లో శిక్షణ ఇస్తూ మెలుకువలు నేర్పిస్తున్న మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించి ఈ ప్రాంతానికి గర్వకారంగా నిలిచిన ఇద్దరు బాలికలను ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి రాణి అభినందించారు. విద్యతోపాటు, కరాటే రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థినీలు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి ఉన్నత శిఖరాలకు చెరుకోవాలని పిఈటి నరేందర్,గ్రాండ్ మాస్టర్ సందీప్, మాస్టర్ ముఖేష్ కోరారు.

# వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్, వనిత కల్వకుర్తి 2025 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం మంగళవారం కల్వకుర్తి వాసవి క్లబ్ భవనంలో ఘనంగా నిర్వహించారు, నూతన అధ్యక్షులుగా బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా నీల కోటీశ్వర్, నీల స్రవంతి, కోశాధికారులుగా మాచిపెద్ది రవి, కల్పన ను నియమించారు. ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథమ్ నాగేష్ గౌరవ అతిథులుగా ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు ,ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కల్వ హరికృష్ణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగింది. అనంతరం గవర్నర్ నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ కలిమిచెర్ల రమేష్, జిల్లా సెక్రెటరీ కోదండరాములు,జిల్లా కార్యదర్శి కండె కృష్ణ,రీజియన్ చైర్మన్ పోల చంద్రమౌళి, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ నీల లింగం ,కలిమి చర్ల గోపాల్, జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల శంకర్, జూలూరి సత్యం, జోన్ చైర్మన్ చిదిరే శ్రీనివాసులు, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు వాస శేఖర్, ఆవోప అధ్యక్షుడు సతీష్ గుప్త, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ కల్వ మనోహర్,మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండురు కృష్ణయ్య,మహిళ సంఘం, యువజన సంఘం అధ్యక్షులు గోవిందు మౌనిక,సంబు తరుణ్, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

# మార్మోగిన శివనామ స్మరణ దీక్షలు చేపట్టిన శివ స్వాములు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలో వెలసిన మహా మహిమాన్విత క్షేత్రం అయిన శ్రీ భద్ర కాళి సమేత శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం రథ సప్తమి పురస్కరించుకొని ఆలయ అర్చకులు శివయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి సమీపిస్తుండడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున శివనామ స్మరణ చేసుకుంటూ శివ దీక్ష చేపట్టారు. ఈ యొక్క పర్వ దినాన్ని పురస్కరించుకుని శివస్వాములకు దేశాయి పల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## శివలింగానికి అభిషేకం



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** రథ సప్తమిని పురస్కరించుకొని తీర్థంబావి దగ్గర గల శివాలయంలో లింగు వెంకటప్ప స్వాముల ఆధ్వర్యంలో 200 మంది శివ స్వాములకు అన్నప్రసదవితరణ నిర్వహించారు అంతకుముందు శరణఘోషలతో భక్తి పాటలతో స్వామివారికి చందన బస్మ కుంకుమ పంచామృతాభిషేకం పుష్పాభిషేకం మహా నైవేద్యం మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ నిర్వహించిన గురుస్వాములను శాలువలతో సత్కరించారు ఈకార్య క్రమంలో గురు స్వాములు ఓంప్రకాష్ చిరు వెంకటేష్ గోవింద్ గిరి శివ నక్క వెంకటప్ప హన్మంతు మల్లప్ప సింగారం జాజాపూర్ పుట్పాక్ పెద్దపోర్ల తదితర గ్రామాల స్వాములు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**కోయిలకొండ న్యూస్ :** జ్యోతిర్లింగాల ద్వాదశి మహా పడిపూజ కార్యక్రమం మంగళవారం మండలంలోని పారుపల్లి గ్రామంలో అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగలా కొనసాగింది. పార్ పల్లి గ్రామానికి చెందిన గురు స్వామి



ఎర్రోళ్ల చెన్నయ్య, రాధా దంపతుల స్వహా గృహములో శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మహా పడి పూజా కార్యక్రమానికి శివ స్వాముల గురు స్వామి కనాయపల్లి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిర్లింగాల ద్వాదశి మహా పడిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామివారిని అలంకార ప్రాయంగా తీర్చిదిద్ది అభిషేకం, నైవేద్యము సమర్పించి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు గావించారు. శివ స్వాముల మహా పడిపూజ లో పాల్గొనడానికి మండలం నుంచే కాకుండా ఇతర మండలాల నుంచి శివ స్వాములు భారీ సంఖ్యలో హాజరయ్యారు. శివ స్వాములు భజన సంకీర్తనలతో, ఆడి పాడుతూ శివనామ స్మరణ గావించారు. దీంతో పారుపల్లి గ్రామమంతా శివ మాయమైపోయింది. జ్యోతిర్లింగాల ద్వాదశి మహా పడిపూజ కార్యక్రమానికి వచ్చి వెళ్లిన శివ స్వాములు అందరికీ నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో శివ స్వాములు గురు స్వాములు రవికుమార్, గార్లపాడు చంద్రశేఖర్, దామాయపల్లి సత్యం, ఇబ్రహీం నగర్ నాగరాజు, సర్వ రమేష్ తదితర శివ స్వాములు ,గురు స్వాములు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర

**- యువత మత్తు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి - తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు**




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో జనవరి 23 -నుండి 28 వరకు క్రీడా పోటీలు నిర్వహించారు . మంగళవారం విజేతలకు క్రౌన్ గార్డెన్ లో బహుమతులను అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ ,దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర కనుక యువత మత్తు,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పాఠశాలల్లో , కళాశాలలో క్రీడలను నిర్వహించడం పట్ల ఏబీవీపీ విద్యార్థులను అభినందించారు. ఈ అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశం యువకులను మానసికంగా మరియు శారీరకంగా దృఢపరచడం అన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి అనారోగ్య పాలవుతున్నారు. ఈ ప్రయత్నం గొప్పదని కొనియాడారు. విద్యార్థులు ప్రపంచంలో వస్తున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని 2040 వరకు వికసిత భారత్ ను నిర్మించాలని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్ విశ్వ గురువుగా నిలవాలని , క్రీడల తోనే మానసిక ఉల్లాసం పెరుగుతుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విభాగ సంఘటన మంత్రి నరేంద్ర , రెండు జిల్లాల సంఘటన మంత్రి మల్లికార్జున్, పాలమూరు విభాగ కన్వీనర్ నరేష్ , రాష్ట్ర కార్యసమితి సభ్యురాలు సౌమ్య ,పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివసాగర్, నగర కార్యదర్శి శివ, వరుణ్, శ్రావణి, శివరాం, సిద్దు, అనుదీప్, ఇంద్రజ, శివ, అరవింద బలరాం, నవీన్, తదితరులు, కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆటవస్తువులు అందజేత



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సింగమ్మ గూడ తండాలోని ప్రభుత్వ అంగన్‌వాడీ పాఠశాల మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతృత్వం పట్ల స్ఫూర్తిని కలిగించే సంఘటన చోటుచేసుకుంది. సాఫ్ట్‌వేర్ నిపుణుడు బాలాజీ నాయక్ దుంగవత్ మరియు ఆయన భార్య సారదా బాయి సభావత్, వైద్య రంగంలో పనిచేసి, ప్రస్తుతం సామాజిక సేవలో నిమగ్నమై ఉన్నారు. వారి పిల్లలు హవిష్ ,త్రయాక్షతో కలిసి మంగళవారం పాఠశాలలకు విద్యా మరియు వినోద సామాగ్రిని అందజేశారు. దుంగవత్ ,సభావత్ ఇద్దరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యను అభ్యసించారు. వారికి పరిమిత వనరుల కారణంగా విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందుల గురించి తెలుసు. ఈ నేపథ్యంలోనే, తమవంతుగా సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందించారు. పిల్లలు ఎదుర్కొంటున్న కష్టాలను మేము అర్థం చేసుకోగలము," అని బాలాజీ అన్నారు. ప్రభుత్వం, మా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతోనే మేము మంచి స్థితిలో ఉన్నాము. ఈవిరాళం ద్వారా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సారదా మాట్లాడుతూ, "విద్యతో జీవితాలు మారుతాయని మేము నమ్ముతున్నామన్నారు. ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ, మనవంతుగా సహాయం చేస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది" అని అన్నారు. తమ పిల్లలకు సమాజ సేవ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగం చేశామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది దుంగవత్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సామాగ్రి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఈ విరాళం సమాజ సహకారానికి నిదర్శనంగా నిలుస్తుంది. చిన్న సహాయం కూడా పిల్లల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకురాగలదని ఈ సంఘటన మరోసారి నిరూపించింది.

# బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి నేతలు

## - ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి నేతలు పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశంలో పేద మధ్యతరగతి ప్రజలకు 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం అని , తెలంగాణ పురోగతి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపు వల్ల తెలంగాణకు రూ,1.5 లక్షల కోట్ల వడ్డీ లేని రుణ పథకం. అర్బన్ చాలెంజ్ ఫండ్ కోసం 10,000 కోట్లు. ఉపాధి హామీ పథకానికి 86 వేల కోట్లు. గ్రామీణ సడక్ యోజనక్ 1600 కోట్లు. ఆసరా పింఛన్లకు 9632 కోట్లు. తెలంగాణలోని పట్టణ ప్రాంతాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇండ్ల కోసం 19,794 కోట్లు. గ్రామాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణానికి 32,426 కోట్లు , కేంద్ర బడ్జెట్ వలన ఎన్నో అదనపు ప్రయోజనాలు తెలంగాణకు లభించాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్లో కేటాయించ లేదని కాంగ్రెస్ నేతలు మాట్లాడడం విడ్డూరంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్ గారు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరి జానకి, అసెంబ్లీ కన్వీనర్ మోక్తాల రేణయ్య , బిజెపి పట్టణ అధ్యక్షులు గండు శ్రీనివాస్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి రంగినేని రవీందర్, జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి తేజస్విని , జిల్లా కౌన్సిల్ మెంబర్ బండారు రామచంద్రయ్య , బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శివచంద్ర గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి వర్గీకరణ అమలు పరచాలి

**- దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర నాయకులు కరిగల్ల సుదర్శన్**



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించిరాష్ట్ర ప్రభుత్వం అమలుపరచాలని దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర నాయకులు కరి గల్ల సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్షల డబ్బులు, 1000గొంతుకల సాంస్కృతిక కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగలను మోసం చేస్తూ, అణచివేస్తున్నారని. మాదిగలకు ఏబిసిడి వర్గీకరణ ద్వారానే సమన్యాయం జరుగుతుంద నే ఉద్దేశంతో తలపెట్టిన ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం నీకి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా సంఘాలు మద్దతు, సంఘీభావం తెలుపుతున్నాయన్నారు. ఏబిసిడి వర్గీకరణ జరిగితే ఎస్సీ లో ఉన్న 59 ఉపకులాలకు న్యాయం జరిగే విధంగా అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. జిల్లాలోని మాదిగలు, ఉప కులాలు అన్ని వర్గాల ప్రజలు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్లో జరిగే లక్ష డబ్బులు 1000 గొంతుకల సాంస్కృతిక కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల పోరం మండల అధ్యక్షులు మిద్దె బంగారయ్య, మండల ప్రధాన కార్యదర్శి వట్టెం మహేష్, మండల ఉపాధ్యక్షులు నరసింహ, మాసయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో జమ్ములమ్మ దేవి ఉత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** శ్రీ జములమ్మ దేవి ఉత్సవాన్ని మంగళవారం అమరచింతలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా నెల రోజులపాటు జరిగే జములమ్మ దేవి ఉత్సవాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జరుపుకొనుచున్నారు. జమ్ములమ్మ దేవి కి భక్తులు తమ తమ నైవేద్యాలను సమర్పించుకొని పూజలను చేశారు. మహిళా భక్తులు శివసత్తులై ఉపవాస దీక్షలతో అమ్మవారికి పూజలను చేశారు. కర్ణాటక, మహారాష్ట్ర, పలు ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించుకున్నారు. ఆలయ ధర్మకర్త మంగలి నరసింహులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. భక్తులు ఆలయం దగ్గర గుడారాలని వేసుకొని అమ్మవారికి పూజలు చేసి నైవేద్యాలను సమర్పించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, వెంకటన్న, పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ వ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణంలో పాల్గొన్నారు ఉదయం స్వామి వారి కి తిరుమంజనం పుష్పాలంకరణ అనంతరం కళ్యాణం నిర్వహించారు పూజారులు ఆగమము రంగాచార్యులు ఆగమము గోపాలచార్యులు తిరునగారి రాఘవేంద్రాచార్యులు తిరునగారి పవన్ కుమార్ ఆచార్యులు భక్తులు పాల్గొన్నారు.

## పాలభిషేకం చేసిన బిజెపి నాయకులు



**రాజాపూర్ మేజర్న్యూస్:** భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండల కేంద్రంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం చేయడం జరిగింది.కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ గారు పార్లమెంట్ సమావేశంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఉపయోగపడే విధంగా ఉందని రైతులకు మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని మండల అధ్యక్షులు కాటేపాగ ఆనంద్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ముఖ్య నాయకులు,జిల్లా నాయకులు మండల శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంగన్వాడి విద్యార్థులకు దుస్తుల పంపిణీ : సూపర్వైజర్ అమృత



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో మంగళవారం ట%శీ%గాపూర్ అంగన్వాడీ-10 కేంద్రంలో ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను విద్యార్థులకు అందజేశారు. గతంలో ముందెన్నడు లేనివిధంగా విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు పంపిణీ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో సూపర్వైజర్ అమృత, అంగన్వాడీ ఉపాధ్యాయులు సంధ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫేర్ వేడుకలే విద్యార్థులను భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తయారుచేసే వేదికలు

### - మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్





**వనపర్తి టౌన్ మేజర్న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో సైన్స్ ఫేర్ వేడుకలు రెండో రోజు కూడా ఘనంగా నిర్వహించారు రెండో రోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ , వనపర్తి మాజీ జెడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి .మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా టౌన్ ఎస్.ఐ హరి ప్రసాద్. పరీక్షల విభాగ అధికారి అధికారి గణేష్. మరియు బి ఆర్. ఎస్ మీడియా కన్వీనర్ బీచుపల్లి యాదవ్, వెటర్నరీ డాక్టర్ మల్లేష్, కార్యక్రమానికి హాజరై విద్యార్థుల ప్రయోగ నమూనాలు పరిశీలించారు, కొన్ని సైన్స్ నమూనాలు, మరియు ప్రాజెక్టులు, మెడికల్ క్యాంపులను సందర్శించి, విద్యార్థులను అభినందించారు, అనంతరం ఈ ప్రముఖులు మాట్లాడుతూ, పాఠశాలలో నిర్వహించే ఇలాంటి సైన్స్ ఫేర్ వేడుకలే విద్యార్థులను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తయారు చేసే వేదికలు అన్నారు,భారతదేశం 1969 లో ఇస్రోను ఏర్పాటు చేసిందని, భారత మొదటి ఉపగ్రహం ఆర్యభట్ట అని, భారతదేశం టెలివిజన్, టెలి కమ్యూనికేషన్, రేడియో మరియు వాతావరణ, ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపి శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఈరోజు మనం అనుభవిస్తున్న సైన్స్ ఫలాల వెనుక ఎంతోమంది శాస్త్రజ్ఞుల నిరంతర శ్రమ, ఒకప్పుడు యుద్ధ విమానాలు, యుద్ధ ట్యాంక్, రాడర్ వంటి టెక్నాలజీకి ఇతర దేశాలపై ఆధార పడిన మన దేశం ప్రస్తుతం స్వదేశీ పరిజ్ఞానంతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ఇతర దేశాలకు మన ఉత్పత్తులను ఎగుమతి చేస్తుందని మన దేశ గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. న్యాయ నిర్ణేతలుగు వివిధ కళాశాలల అధ్యాపకులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రాండ్ చాంపియన్ షిప్ విద్యార్థులను సన్మానించిన డీ ఎస్పీ వెంకటేశ్వర్లు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆర్కే స్పోర్ట్స్ కరాటేడూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఇటీవలే నిర్వహించిన ఎంపీ కప్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కటా కేటగిరీలో గ్రాండ్ ఛాంపియన్ సాధించిన విద్యార్థులను డీఎస్పీ వెంకటేశ్వర్లు సన్మానం చేశారు. స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ కే రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ క్యాటగిరి లో వర్షిని. బ్రౌన్ బెల్ట్ క్యాటగిరి లో నవ్య. కలర్ బెల్ట్ క్యాటగిరిలో ఆరాధ్య. వినూత్న అమ్మాయిల విభాగంలో గ్రాండ్ ఛాంపియన్ సాధించగా, అబ్బాయిల విభాగంలో బ్రౌన్ బెల్ట్ కేటగిరిలో రాహుల్, కలర్ బెల్ట్ క్యాటగిరి లో రేవంత్, గణేశ్ ,వైట్ బెల్ట్ క్యాటగిరిలో రితిక్ లు గ్రాండ్ చాంపియన్లుగా నిలిచినట్లు తెలిపారు. డిఎస్పి వెంకటేశ్వర్లు విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో అకాడమీ అడ్వైజర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## వేధింపులపై మౌనం వద్దు, షీటీంకు ఫిర్యాదు చేయండి : జిల్లా ఎస్పీ జానకి






**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా డి. జానకి భరోసా షీ టీమ్ కళాబృందం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రం మొనప్పగుట్ట నందు గల భరోసా,షి టీం కేంద్రాన్ని సందర్శించి భరోసా, షీ టీమ్ కళాబృందం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా డి జానకి భరోసా కేంద్రం ద్వారా మహిళలు, పిల్లలు వేధింపులపై మౌనం వద్దు, షీ టీం కు ఫిర్యాదు చేయండి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. సమక్షించి అందిస్తున్న సలహాలు, మానసిక సహాయం, చట్టపరమైన మార్గదర్శకాలను మరింత మెరుగుపరచడానికి సూచనలు చేశారు. మహిళలపై వేధింపులను నివారించడానికి షీ టీమ్లు చేపడుతున్న చర్యలను విశ్లేషించారు. సమాజంలో మహిళల భద్రతను పెంపొందించడానికి షీ టీమ్ల పనితీరును మరింత సమర్థవంతంగా చేయడానికి మార్గదర్శకాలు ఇచ్చారు. సామాజిక అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడంలో కళా బృందం పాత్రపై దృష్టి సారించారు. మహిళల భద్రత, శిశు సంరక్షణ, సైబర్ నేరాల, ట్రాఫిక్ నిబంధనలు నివారణ వంటి అంశాలపై కళాబృందం ప్రదర్శనలను మరింత ప్రభావవంతంగా నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందించారు.ఈ సమీక్షా సమావేశం ద్వారా మహిళల భద్రత, శిశు సంరక్షణ, సైబర్ నేరాల నివారణ ట్రాఫిక్ నిబంధనలు వంటి అంశాల్లో భరోసా, షీ టీమ్, కళాబృందం సిబ్బంది సమన్వయంతో పనిచేసే విధానాలను రూపొందించారు. సమాజంలో అవగాహన పెంపొందించడానికి, బాధితులకు తక్షణ సహాయం అందించడానికి, నేరాలను నివారించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా మహిళల భద్రతకు సంబంధించిన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ పి.ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, భరోసా ఇన్చార్జి ఉమెన్స్ ఎస్.ఐ సుజాత, భరోసా సిబ్బంది, షి టీమ్ మరియు కలా బృందాం సిబ్బంది శివ, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ధ్వజస్తంభాన్ని ప్రారంభించిన రాజ్ కుమార్ రెడ్డి

### - దేవాలయాల శిఖరాలకు రూ.10 లక్షల రూపాయల విరాళం - రాజ్ కుమార్ రెడ్డిని సత్కరించిన ఆలయ నిర్వాహకులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని బహార్ పేటలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులకు ఘనస్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం హనుమాన్ దేవాలయం, చౌడేశ్వరి మాత ఆలయాల్లో రాజ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన హనుమాన్, చౌడేశ్వరి మాత దేవాలయాల్లో భక్తులు కోరిన కోరికలు నెరవేరుతున్నాయని తెలిపారు. దేవాలయాల్లో రెండు శిఖరాల నిర్మాణానికి రూ.10లక్షలు ఖర్చు అవుతుందని, ఆ ఖర్చులను భీష్మరాజ్ ఫౌండేషన్ భరిస్తుందని భరోసా కల్పించారు. దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని హామీనిచ్చారు. అనంతరం భక్తులకు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేయగా, రాజ్ కుమార్ రెడ్డి భక్తులకు అన్నదానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నర్సమ్మ రాము, వరలక్ష్మి కార్తీక్, వెంకటప్ప, దేవాలయ నిర్వాహకులు శంభు ప్రభాకర్, ఆకుల బాలప్ప, నర్సింహులు, దత్తు, గొల్ల గోపాల్, కృష్ణ, భీమప్ప, మాణిక్యప్ప, నర్సింహ, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, హనుమంతు, శ్రీనివాస్, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం.సంతోష్, మారుతి యువ ఫ్రెండ్స్ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కేంద్రంలో డ్రీమ్ బడ్జెట్ రిలీజ్ చేసినందుకు ప్రధాని మోడీ ఫొటోకు పాలాభిషేకం



**రేవల్లి మేజర్ న్యూస్ :** పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డ్రీమ్ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజానీకానికి మేలు చేకూర్చేలా ఉందని, మంగళవారం రేవల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు బాలు నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులంతా కలిసి ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం ప్రధాని మోడీ అందరికి సమన్యాయంగా జరిగేలా ఈ డ్రీమ్ బడ్జెట్ ప్రవేశం పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరగబోయే స్థానిక ఎలక్షన్ లో నూతన ఓటర్ల జాబితాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్, మండల కిషన్ మోర్చా అధ్యక్షుడు జమ్ములు, ఉపాధ్యక్షుడు రాము, మహబూబ్, పరుశురాం, తిరుపతి, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో వికలాంగులకు అన్ని స్థాయిలలో రిజర్వేషన్ కల్పించాలి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు రవీందర్ రెడ్డి మంగళవారం మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఐ సి సి మ్యానిఫెస్టో 2024 హామీ ప్రకారం అన్ని స్థానిక సంస్థల్లో అన్ని స్థాయిలో పంచాయతీ,ఎం పి పి,జడ్ పి పి,మున్సిపాలిటీ,మున్సిపల్ కార్పొరేషన్లలో ఒక మహిళా,ఒక పురుషుడైన వికలాంగులకు నామినేటెడ్ అవకాశాలు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో మరో యువ నాయకుడు కుడుముల నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 6న జిల్లా సాఫ్ట్ బాల్ సీనియర్ పురుషుల జట్టు ఎంపిక.

**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు వరంగల్ జిల్లా లో జరగబోయే 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పుష్యుల ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా సాఫ్ట్ బాల్ పురుషుల జట్టుకు ఈనెల 6వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక స్టేట్ మైదానంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం సభ్యులు రాఘవేందర్ నాగరాజులు తెలిపారు. వివరాలకు 995916610 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## టెక్నీకల్ కోర్సుల వల్లే ఉపాధి అవకాశాలు అధికం....

**నాగర్కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహా**



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు టెక్నీకల్ కోర్సుల పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల చిన్న వయస్సులోనే ఉపాధి అవకాశాలు పొందుతారని నాగర్కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ అన్నారు. మంగళవారం మండలంలోని కల్వరాల గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాలిటెక్నీక్ కోర్సుల పట్ల నరసింహ ఆధ్వర్యంలో పాఠశాల జిహెచ్ఎం రాజవర్ధనచారి ఉపాధ్యాయుల సమక్షంలో పెబ్బేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకుడు కేతావత్ దశరత్ నాయక్ చే అవగాహన కల్పించారు. పదవ తరగతి అనంతరం టెక్నీకల్ కోర్సుల్లో చేరే విధానంతో పాటు కోర్సుల్లో ఏ విధంగా రాణించలానే అంశాలపై అధ్యాపకుడు విద్యార్థులకు అర్థమయ్యేల వివరించడం జరిగింది. గ్రామీణ విద్యార్థులు నైపుణ్య కోర్సుల్లో రాణించి గ్రామాలకు తల్లిదండ్రులకు. ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల7న"లక్ష డప్పులు-వెయ్యి గొంతులు చలో హైదరాబాద్ ప్రోగ్రాం విజయవంతం చేయాలి

**- "సంఘీభావం తెలిపిన మండల కుల సంఘాల నాయకులు**



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్లను ఏబీ సీడీలుగా వర్గీకరించాలని,సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు'మందకృష్ణ మాదిగ'ఈనెల.7.చెలో. హైదరాబాద్ లో తలపెట్టిన'లక్ష డప్పులు వెయ్యి గొంతులు'కార్యక్రమ సందర్భంగా దేవరకద్ర మండల లోనే ఉన్నటువంటి కుల సంఘాల పెద్దలు మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి. జగన్మోహన్ రెడ్డి. చల్మారెడ్డి ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి టీసీసీను. కురువ సంఘం సభ్యులు కేవీ రాజు.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం. గుద్దేటి చంద్రయ్య. కార్యదర్శి. ఉప్పరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యం సాగర్ ప్రతి కుల సంఘాల నుండి ప్రతి ఒక్కరు పాల్గొని ఈరోజు మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు.దొబ్బలి ఆంజనేయులు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి హాజరై వారు మాట్లాడుతూ. ఎన్నో ఏళ్ల నుండి పోరాటాలు చేస్తూ కుల హకుల కోసం నిరంతరం కృషి చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు దండులా కాలి తమ హక్కులను పోరాడుతూ ఎస్సీ వర్గీకరణ తప్పనిసరిగా చేయాలని మేము కూడా ప్రతి ఒక్కరం సంఘీభావం తెలుపుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజన్ కుమార్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బాలరాజు. ఉపాధ్యక్షులు ఇంద్ర రాజు. సీనియర్ నాయకులు జగన్మోహన్ .గడ్డమీద రాజు. చెన్నప్ప .రామస్వామి. భంగిరాజు .ఎద్దుల కృష్ణయ్య. మెకానిక్ అంజి .విస్కీల రాజు. కోట ప్రదీప్.గుడిసె బాలరాజు. శ్యాంసుందర్. వెంకటగిరి విజయ్ .సాయి పాల్గొన్నారు.

## రైతు, కార్మిక, కూలీల ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను సవరించాలి : ప్రజా సంఘాల డిమాండ్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఈ నెల మూడో తేదీన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు కార్మిక కూలి ప్రజా వ్యతిరేక బడ్జెట్ను సవరించాలని ప్రజా సంఘాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పెట్టినటువంటి బడ్జెట్, ప్రజలకు అనుకూలంగా లేదని దేశ అభివృద్ధి కాకుండా దేశ తిరోగమనం కు అద్దం పట్టేలా ఉందని వెంటనే బడ్జెట్ ను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు వ్యవసాయ రంగానికి గత సంవత్సరం కన్నా ప్రస్తుతము పదివేల కోట్లు రూపాయలు తగ్గించారని యూరియాపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించారని కాంప్లెక్స్ ఎరువులపై కూడా సబ్సిడీ తగ్గించారని ఎరువు ల సబ్సిడీ తగ్గించడం వలన భారతదేశ రైతాంగానికి భారమై వ్యవసాయ రంగం దెబ్బతింటుందని ఆయన విమర్శించారు ఆహార భద్రత పథకాన్ని కూడా నిధులు తగ్గించా రనీ కార్మిక సంక్షేమానికి అసంఘటిత రంగ కార్మికుల కోసం బడ్జెట్లో వుసే లేదని ఆయన ఎద్దేవా చేశారు దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో గత సంవత్సర కన్నా నిధులు తగ్గించారని దీనివలన వలసలు పెరిగే అవకాశం ఉందని కాబట్టి అన్ని రంగాలకు నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు జిల్లా సహాయ కార్యదర్శి జి లక్ష్మణ్ జిల్లా కమిటీ సభ్యులు వి వెంకటేష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామయ్య జి అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షల డప్పులు -వేల గొంతుల ర్యాలీ కి కదం తొక్కండి.

**- ఎమ్మార్పీఎస్ అమ్రాబాద్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కొయ్యల వెంకటేష్.**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఎస్సి రిజర్వేషన్ లను ఏ, బి, సి, డి లుగా వర్గీకరించాలని సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పును వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7 న హైదారాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పుల, వేల గొంతుల సాంస్కృతిక ర్యాలీకి వంగూరు మండలం నుండి ప్రతి మాదిగ బిడ్డ పాల్గొని కదం తొక్కలని. మండల అధ్యక్షులు కోయల వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద లక్ష డప్పుల– వేల గొంతుల సాంస్కృతిక ర్యాలీ కీ సంబధించిన వాల్ పోస్టర్లను విడుదల చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ముప్పై ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వచ్చినప్పటికీ జాప్యం జరుగుతుందని. కుట్రలను తిప్పి కొట్టడం కోసం మాదిగ మాదిగ ఉపకులాల ఆద్వర్యంలో లక్ష డప్పుల, వేల గొంతుల సాంస్కృతిక ర్యాలీ నిర్వహిస్తున్నారని, అందుకు ప్రతి గ్రామం నుండి పెద్దఎత్తున డప్పు సంకన వేసుకొని తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సదర్ నాయకులు సర్దార్ తాయారు అల్లి, ఎండి అన్వర్ ఎండి అలీ పాషా,నాయిని బ్రహ్మ సంఘ%శీ% జిల్లా ఉపాధ్యక్షులు గోలి మల్లేష్, గౌడ సంఘ%శీ% నాయకులు నోముల రవి గౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నీల కొండయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆలేటి బాల్ సాయిలు,తాడం మల్లన్న బర్పటి వెంకటేష్ ఎం ఈ ఎఫ్ ఎం నాయకులు అలేటి శివ,ఈశ్వర మాదిగ జాతి కుల పెద్దలు పాల్గొన్నారు.

## వర్గీకరణ ధ్యేయంగా లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమం

**- లక్ష డప్పులు వేల గొంతు లు కార్యక్రమానికి పాదయాత్ర**



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ఏబిసిడి వర్గీకరణ దేయంగా లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు వినయ్అన్నారు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో నిర్వహిస్తున్నటువంటి లక్ష డప్పులువేల గొంతులు. సాంస్కృతిక మహా ప్రదర్శన ర్యాలీని విజయవంతం చేయడానికి నాగర్ కర్నూల్ ల్ మండలంలోని గగ్గలపల్లి గ్రామానికి చెందిన వినయ్ అనే యువకుడు గగలపల్లి గ్రామం నుండి హైదరాబాదు కు పాదయాత్రగా బయలుదేరాడు మంగళవారం మండల కేంద్రానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వినయ్ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ నే ద్వేయంగా గత 30 సంవత్సరాల నుండి పట్టు వదలకుండా పోరాటం చేస్తున్నటువంటి పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు ప్రజాసంఘాలు సంఘీభావంగా మద్దతు తెలుపుతూ ముందుకు వస్తున్నారని ఈ సమయంలో ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ వెంటనే ఏబిసిడి వర్గీకరణకు ఆమోదం తెలిపి వర్గీకరణ ఏర్పాటుకు కృషి చేయాలని వినయ్ కోరారు పాదయాత్రకు దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర నాయకులు కరిగళ్ళ సుదర్శన్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కరిగల దశరథం, దళిత జర్నలిస్టుల పోరం మండల అధ్యక్షులు మిద్దె బంగారయ్య, మండల ప్రధాన కార్యదర్శి వట్టెం మహేష్, మండల ఉపాధ్యక్షులు నరసింహ, జిల్లా డప్పుల సంఘం నాయకులు లక్ష్మణ్, విజయ్ కాంత్, శివ, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు రామచందర్, రాములు, రాజేష్, నరసింహ, తదితరులు మద్దతు తెలిపి స్వాగతం పలికారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం...



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామనికి చెందిన సాకలి యాదయ్య(44) మరణించడం జరిగింది.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముస్తాఫా, వెంకట్ రెడ్డి, బంద్రా రమేష్,జంగయ్య,చెన్నయ్య, రాఘవేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమన్యు యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం గుండ్లపొట్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన దారా లక్ష్మమ్మ(45) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ధర రమేష్,దారా నాగరాజు,గుడిగానీపల్లి లక్ష్మయ్య యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా- ఇద్దరికీ గాయాలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని ఎస్ ఎస్ వి స్పిన్నింగ్ మిల్ దగ్గర గల 44వ జాతీయ రహదారిపై మంగళవారం ఆటో బోల్తా పడిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. బలీదు పల్లి నుండి అడ్డాకుల సమీపంలోని ఎస్ఎస్వి కంపెనీకి దగ్గరగాగల ఓ హోటల్లో భోజనం చేయడానికి ఎర్రజమ్మని మొగిలయ్య, నరసింహులు ఆటోలో బయలుదేరారు. కాగా జాతీయ రహదారిపై ఆటో అదుపుతప్పి రోడ్డు ప్రక్కకు దూసుకుపోయి క్రింద పడిపోయింది. దాంట్లో ఆటో నడుపుతున్న నరసింహ కు స్వల్ప గాయం కాగా ఎర్రజమ్మని మొగలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కారును ఢీకొన్న అడవి పంది ఇద్దరికీ తీవ్ర గాయాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** చౌదరిగూడెం గ్రామానికి చెందిన శివలింగం, యాదయ్యల కారుకు అడవిపంది ఢీకొని తీవ్ర గాయాలైనట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.వివరాల్లోకెళ్తే చౌదరి గూడెం గ్రామానికి చెందిన గట్టప్పగారి శివలింగం,కారు డ్రైవర్ యాదయ్యలు సోమవారం మహబూబ్ నగర్ పని నిమిత్తం వెళ్లి,తిరిగి చౌదరిగూడెం వస్తుండగా రాత్రి9బీ45 గంటల సమయంలో కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో అడవి పంది అడ్డం రాగా,పందిని తప్పించబోయి కార్ బోల్తా పడి ఇరువురికి తీవ్రమైన గాయాలు అయ్యాయి,ఇద్దరినీ 108 అంబులెన్స్ లో ఎస్వీఎస్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.శివలింగం తమ్ముడైన మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు విక్రమ్ తెలిపారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని కుర్మిద్ద తండా లో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన ముదురెచ్చ కిషన్ నాయక్ క్యాన్సర్ తో బాధపడుతూ మృతి చెందారు. మంగళవారం బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సాయంకాలం 3వేల రూపాయల నగదులు తన అనుచరుల ద్వారా అందజేశారు, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు,ఈ కార్యక్రమంలో మాజీ ఉప్ప సర్పంచ్ శ్రీను నాయక్, గ్రామ కమిటి అధ్యక్షుడు హనుమంత్ నాయక్, గౌర్య నాయక్, పెద్ద బీము, సక్రూ, ప్రశాంత, గోపీ, పరమేష్, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## క్లాస్మెట్ కుటుంబానికి రూ. 11350ల ఆర్థిక చేయూత



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** వీపనగండ్ల కు చెందిన వడ్డె బాలకిష్టయ్య అనారోగ్యం భారీన పడి గత నెలలో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడం మృతుని కుమారుని క్లాస్మేట్స్ 2016-17బ్యాచ్ కు చెందిన పలువురు క్లాస్మెట్ కుటుంబానికి అండగా నిలచి తోచిన సహాయం చేయాలని నిర్ణయయించుకున్నారు. మంగళవారం తోటి క్లాస్మేట్స్ రూ. 11350పోగుచేసి మృతుని భార్యకు అందజేశారు. ఈ తోటి స్నేహితులు స్థానిక ఆంజనేయ యూత్ సభ్యులు నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ఆర్థిక సహాయం అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో తోటి క్లాస్మేట్స్ పాల్గొన్నారు.

### బిజెపి జిల్లా అధ్యక్షునిగా డి. నారాయణ ఎన్నిక పట్ల హర్షం



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** బిజెపి పార్టీలో బీసీలకు తగు ప్రాధాన్యత ఉంది అనడానికి రొండో పర్యాయం కూడా డి. నారాయణను వనపర్తి పార్టీ అధ్యక్షునిగా ఎంపిక చేయడమేనని వీపనగండ్ల బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల నారాయణ అన్నారు. మంగళవారం అయన మాట్లాడుతూ బిజెపి ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వాసిస్తున్నారని ఆయన అన్నారు. నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొల్లాపూర్ అభివృద్ధి ప్రదాత ఎల్లేని సుధాకర్ రావు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో ఎల్లేని కృషి ఎనలేనిదని ఆయన అన్నారు.

## అన్నాసాగర్ లో జరిగిన హెల్త్ క్యాంప్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో మహిళభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత అధ్వర్యంలో గ్రామంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ లో గ్రామ ప్రజలకు బి.పి., షుగర్, హెనిమియ మరియు 50 రకాల టెస్ట్ లు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారికత జెండర్ స్పెషలిస్ట్ అనిత, నరసింహ, సి ఎస్ సి టిమ్ గ్రామ యువకులు మోహన్ రాజ్ , మాజీ సర్పంచ్ రాముల్ , కిష్టప్ప, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## దేవస్వామి మృతికి జాన్ వెస్లీ నివాళులు



**అమరచింత, మేజర్ న్యూస్:** యుటిఎఫ్ జిల్లా నాయకులు ఏ. దేవస్వామి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. దేవ స్వామి మృతి పట్ల సిపిఎం పార్టీ నాయకులు తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. మంగళవారం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అమరచింతకు చేరుకొని దేవ స్వామి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి. జబ్బార్, జిల్లా నాయకులు ఎండి, మహమూద్, బాల్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి, మండల నాయకులు అజయ్, ఆర్ ఎన్. రమేష్, బి. వెంకటేష్, బుచ్చన్న, నరసింహ, వెంకటేష్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా కమ్యూనిస్టు పార్టీని నమ్ముకుని పార్టీ బలోపేతానికి కృషిచేసిన దేవస్వామి మృతి పట్ల పార్టీకి తీవ్ర లోటుయని బాధను వ్యక్తం చేశారు. యుటిఎఫ్ నర్వ మండల అధ్యక్షులుగా దేవస్థానం కొనసాగుతూ రిటైర్డ్ అయ్యేదాకా ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమించిన నాయకుడని తెలిపారు. దేవస్వామి కుటుంబ సభ్యులను జాన్ వెస్లీ పరామర్శించారు. దేవ స్వామి మృతికి సిపిఐ, సిపిఎం ఎమ్మెల్ మాస్ లైన్ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు.

### డా అర్జున్ కుమార్ ను సన్మానించిన పియు బోధనేతర సంఘం



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయం బోధనేతర ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎంబీఏ విభాగం అధ్యాపకులు డాక్టర్ అర్జున్ సార్ ఇటీవల డిజైన్ విభాగం లో స్టాక్ మార్కెట్ ప్రిడిక్టర్ లో పేటెంట్ హక్కులు సాధించిన సందర్భంలో వారిని బొకే ,శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామ్మోహన్ జి ,ఉపాధ్యక్షులు పర్వతాలు ,కార్యవర్గ సభ్యులు రాము, శివరాములు ప్రధాన కార్యదర్శి బుర్రన్న సంతోష్ మరియు డాక్టర్ భూమన సార్ పాల్గొన్నారు.

## బీసీ కులగణన లో రాజకీయ కుట్రను తిప్పి కొట్టాలి.

### బిజెపి బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవి గౌడ్.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బీసీ కులగణన లో రాజకీయ కుట్రను తిప్పి కొట్టాలని బిజెపి బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవి గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ బీసీల జనాభాను తక్కువ చూపించడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని, కులగణన సర్వే పారదర్శకంగా చేయలేదని మండి పడ్డారు, కేవలం మొక్కుబడిగా చేసిన బీసీ కుల గణన పై బీసీలందరూ ఏకతాటిపై వచ్చి రాష్ట్ర ప్రభుత్వంపై తిరగబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, బిజెపి బీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్, బిజెపి నాయకులు సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీనరసింహ తదితరులు ఉన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకులు ముందస్తు అరెస్ట్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ నాయకులను మంగళవారం నాడు ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు సర్పంచుల పెండింగ్ బిల్లులు బిసి కుల గణన తప్పుల తడక ఉందన్న విషయంపై బి ఆర్ఎస్ రాష్ట్ర పిలుపుమేరకు  హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలో నిరసనకు పిలుపునివ్వడంతో ఎలాంటి ఆవంచినియ సంఘటనలు జరగకుండా ముందస్తుగా టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసినట్లు తెలిపారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనదని దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు సయ్యద్ కలాం పాషా తెలిపారు. కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ వైద్యులచే కంచి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 30 మంది కంటి పరీక్షలను చేసుకున్నట్లు తెలిపారు. కంటి చూపు తో బాధపడుతున్నాను 18 మంది రోగులను గుర్తించి మహబూబ్నగర్ కందులు రాంరెడ్డి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చేయుటకు తీసుకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. కంటి ఆపరేషన్ అనంతరం ఆ రోగులను మళ్లీ అమరచింతకు పంపిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు రూప శ్రీ, నికిత, జ్యోతి, హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆదిలక్ష్మి, శారద, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించండి

### - మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ మండల పరిధిలోని ఉన్న రైతులు పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించారు మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి రైతులకు సూచించారు . మంగళవారం రోజు ఆయన మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు . ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ,ఆలంపూర్ మండలం  కేంద్ర ప్రభుత్వం పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించడం కోసం  జాతీయ ఆహార భద్రత పథకం  2024-25 కింద వేసవికాలం లో సాగుకు అనుకులమైన మినుములు రకం ఎల్.బి.జి.-787 ను రైతులకు 100 శాతం రాయితీలో డేమో మినికిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో వ్యవసాయ అధికారి-నాగార్జున రెడ్డి, విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి'34 వేల'ఆర్థిక సహాయం

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన బంటు చెన్నయ్య గత నెల 23న మరణించాడు.అతని సహచర (1991-92విద్యా సంవత్సరానికి చెందిన) 32మంది మిత్రులు, బంటు చెన్నయ్య అంతిమ సంస్కారం రోజున అతని కుటుంబానికి కొంత ఆర్థిక తోడ్పాటును అందించాలను కున్నారు. మంగళవారం చెన్నయ్య భార్య నిర్మలమ్మకు రూ.34,000 అందించి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో క్రింది గెరి పెద్దమనిషి బోయిని నర్సింహులు, కుటుంబ సభ్యులు శ్రీనివాసులు (చెన్నయ్య అన్న), రవీందర్ రెడ్డి, సత్యం, రాఘవేందర్ గౌడ్, యాదయ్య, రాజేశ్వర్ రెడ్డి, భాస్కర్, ఆనంద్, జామీల్ అజ్మత్, నర్సింలు, నర్సింలు రుక్కపల్లి, ప్రేమరాజు, కృష్ణయ్య, కృష్ణయ్య గౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలి.

### - ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే ఆపాలి.

### - ప్రభుత్వం ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్.




**అలంపూర్ మేజర్ న్యూస్ :** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టి న ఇథనాల్ పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ .వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ బృందంతో కలిసి ఫ్యాక్టరీ నిర్మాణ స్థలం వద్ద చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గత 13 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షల వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ స్థానికంగా ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమ యాజమాన్యం పరిశ్రమ నిర్మాణానికి పూనుకోవడం సరైనది కాదని కనీసం గ్రామపంచాయతీ అనుమతి కూడా తీసుకోలేదని తెలిపారు. 27 ఎకరాలు భూమి పరిశ్రమ కోసం సేకరించామని చెబుతున్న యాజమాన్యం కేవలం 6 ఎకరాల 29 గుంటలకు మాత్రమే నాలా పర్మిషన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ దగ్గర తీసుకున్నారని తెలిపారు. పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి 156 ఎకరాలు ఉన్నదని ఆ భూమిలో దళితులంతా సాగులో ఉన్నారని పంటలు వేశారని ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందని, అలాగే 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్నదన్వాడ గ్రామం ముంపుకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా పరిశ్రమకు సేకరించిన భూమికి ఆనుకుని ఉన్నదని ఇలాంటి చోట ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను గమనించకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరైనది కాదని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు అయితే వచ్చే ఇబ్బందులు ధ్వనికాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వీటివల్ల వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోకుండా పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం ప్రజలను విస్మరించి కేవలం పెట్టుబడిదారులకు న్యాయం చేయడం కోసమే గతప్రభుత్వ వైఖరి ఉన్నట్లుగా అర్థమవుతుందని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు అయితే ఇబ్బందులు ఎదురవుతాయని తమ పచ్చటి పంట పొలాలు నాశనం అవుతాయని తుంగభద్ర నది నీళ్లు కాలుష్యం అవుతాయని రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, ననసూరు, మాన్ దొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజీ క్యాంపు పచ్చర్ల తుమ్మిళ్ల ముండ్లదిన్నె తాండ్రపాడు గార్లపాడు తనగల తదితర గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు దగ్గర కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పార్లపల్లి దగ్గర నిర్మించిన ఇథనాల్ ఫ్యాక్టరీల పరిస్థితులు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఈ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని ప్రజల ఆందోళనను పరిగణలోకి తీసుకొని పరిశ్రమ యాజమాన్యం నిర్మించ తల్లి పెట్టిన పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయాలని  కోరారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామాల రైతులందరూ గత నాలుగు నెలలుగా నిర్విరామంగా వివిధ రూపాలలో పోరాటాలు కొనసాగించడం అభినందనీయమని గ్రామాలలో కమిటీలు వేయడం ప్రజల ఐక్యపరచడం భవిష్యత్తు పోరాటానికి తెలిపారు. రాజకీయ ప్రలోభాలు పెట్టిన బెదిరింపులకు గురిచేసిన అదరకుండా బెదరకుండా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.  పోలీసు అధికారులు కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలని ప్రజాతంత్ర యుతంగా పోరాటం చేసే హక్కు ఎవరికైనా ఉంటుందని ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా పోరాడుతున్న రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని అక్రమ కేసులు పెట్టి రైతులను ఇబ్బందులు పెడితే సిపిఎం పార్టీగా వారికి అండగా నిలిచి పోరాడుతామని తెలిపారు. ఒకవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ మరోవైపు స్థానికంగా అదే పార్టీకి సంబంధించిన నాయకులు పరిశ్రమను వ్యతిరేకిస్తున్నామంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వంతో ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయించాలని అన్నారు. రైతులు చేస్తున్న దీక్షల దగ్గరికి వెళ్లి మద్దతు తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి తో పాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుఏ పరంజ్యోతి రేపల్లె దేవదాసు జీకే ఈదన్న మద్దిలేటి రమేష్ రాజోలి మండల కార్యదర్శి విజయ్ కుమార్ కెవిపిఎస్ నాయకులు సామేలు,కర్ణ దినకర్, సత్య రాముడు తదితరులు ఉన్నారు.

## ఈనెల 6 న అచ్చంపేటలో అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** గత వారం ప్రజా యుద్ధనౌక గద్దరన్న ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యానులకు నిరసిస్తూ ఈనెల 6 తేదీ ఉదయం 10 గంటలకు అచ్చంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అంబేద్కర్ విగ్రహ కమిటీ సంఘం మరియు అంబేద్కర్ సంఘం నేతలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచ్చంపేట స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ,తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పాల్గొనబోతున్నారని,ఈ నిరసన. రాలికి అన్ని వర్గాల ప్రజలు కుల ప్రజాసంఘాలు, అంబేద్కర్ సంఘాలు,  దళిత సంఘాలు, ఉపాధ్యాయులు, కవులు, కళాకారులు, అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాతుకుల శ్రీశైలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు.జక్కగోపాల్. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జక్క రామస్వామి పేరుముల.గోపాల్ సిపిఐ నాయకులు  రామ్ రహీం ఆటో యూనియన్ నాయకులు మైబెల్లి దగ్గర నిర్మాణ కమిటీ సభ్యులు చేవ్వ పాండు జేఏసీ  నాయకులు శ్రీను నాయక్ జక్క.జగన్. ఆటోయునియా నాయకులు వెంకటేష్

## నిరుపేదలకు ఇంటి జాగ ఇల్లు నిర్మించి ఇవ్వాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శులకు సభ్యులు ఎం బాల నరసింహ




**పాలమూరు మేజర్ న్యూస్:** ఇంటి జాగా లేని నిరుపేదలకు, ఇంటి జాగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇవ్వగా మిగిలిన  డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు కేటాయించాలన్నారు.  ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని కోరుతూ మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ ఆధ్వర్యంలో  మహబూబ్నగర్ అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో  ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి స్థలం లేని నిరుపేదలకు, ప్రభుత్వమే ఇంటి జాగాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 523  సర్వే నెంబర్ లో పట్టాలు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కి అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా  కార్యవర్గ సభ్యులు పి.సురేష్,డి.రాము, రైతు సంఘం నాయకులు చాంద్ పాషా, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కోట కదిరి నరసింహ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కె.పద్మావతి,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు, సిపిఐ నాయకులు లక్ష్మణ్,మహేష్, గూడుబాషా,రాములు, ఆనంద్,శ్రావన్ కుమార్,శివ, ఇందిరా పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణాన్ని తిలకించారు, అనంతరం స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు, కళ్యాణ మహోత్సవంలో మాజీ సర్పంచ్ రమాదేవి వెంకటేశ్వర శర్మ, నాయకులు అన్నారపు వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మాధవలు, మల్లేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు బద్రతాలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు



**నర్వ మేజర్ న్యూస్:** ఎండ కాలం, సమీపిస్తున్నది మండల ప్రజలు తస్మత్ జాగ్రత్త అని ఎసై కుర్మయ్య తెలిపారు, మంగలవారం నర్వ మండల ప్రజలకు రోడ్డు బద్రతా వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. ఈసందర్భంగ వారు మాట్లాడుతూ వాహన దారులు మద్యం తాగి వాహనాన్ని నడుపరాదు, చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వరాదు. ఎండాకాలం సమీపిసు న్నది. గ్రామాల్లో ప్రజలు అరుబయట, మిద్దెల పైన నిద్ర పోతుంటారు. దొంగలు పడే అవకాశాలు ఉంటాయి జాగ్రత్తగా ఉండాలన్నారు, సైబర్ నేరగాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక వేసవి తాపానికి విద్యార్థులు, చిన్నపిల్లలు ఈత కోసం కాలువల నీటిలోనికి, బావుల్లోనికి వెళ్తుంటారు. జాగ్రత్తగా ఉండాలని తెలిపారు గ్రామాలొ ప్రజలు జాగ్రతగా ఉండాలన్నారు. ఈ కార్యకమంలో పిఎస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో నాలుగు లక్షల నగదు దొంగతనం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో సరఫ్ బజార్ చౌరస్తాలో మంగళ వారం రోజు మధ్యహ్నాం దొంగతనం కలకలం రేపింది. దామరగిద్ధ మండలం కానుకుర్తి గ్రామానికి చెందిన నారాయణ జి నారాయణపేట యూనియన్ బ్యాంక్ లో మధ్యహ్నాం డబ్బులు విత్ డ్రా చేసుకుని సొంత గ్రామానికి బయలుదేరి చౌక్ లో ఒక బేకరి ముందు వాహనం నిలిపి కేకు తీసుకొని తిరిగి చూసే సరికి తన ఎక్స్ఎల్ వాహనం పై ఉంచిన నాలుగు లక్షల డబ్బుల సంచి కనిపించడం లేదని దొంగతనం జరిగిందని గ్రహించి నారాయణపేట పోలీసు లకు పిర్యాదు చేసినట్లు బాధితుడు ఆవేధన వ్యక్తం చేశాడు. సీసీ ఫ్యూటేజ్ రికార్డు ప్రకారం పోలీసులు అద్ర్యాప్తు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## మద్యాన బోజనాన్ని పరిశీలించిన తహసీల్దార్ మల్లారెడ్డి



**నర్వ మేజర్న్యూస్:** మండల పరిదిలోని నాగిరెడ్డి పల్లె గ్రామంలోని ప్రభుత్వ పాథమిక పాఠశాలను తహసీల్దార్ మల్ రెడ్డి, సందర్శించారు. ఈసంద న్బంగ వంటలను పరిశీలిం చారు, అన్నం, కూరగాయా లను పరిశీలి ంచారు. విద్యార్తులకు నాన్యతతో కూడిన వంటలను చేసి పెట్టాలని వంట మనుషులకు, ఉపాద్యాయులకు సూచించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. బియ్యం. కూరగాయలను పరిశీలించారు. వంట గదిని శుబ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది బాలరాజ్, ప్రదానోపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నవజాత శిశువుల మరణాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నవజాత శిశువుల మరణాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మంగళవారం వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదేవిధంగా, 2024 లో జిల్లాలో నవజాత శిశు మరణాలు సంభవించిన నాలుగు కేసులపై సంబంధిత పీహెచ్సీ వైద్యులు, బాధితులతో వెబ్ ఎక్స్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరణాల గల కారణాలను వైద్యులు తెలపగా, బాధితులతో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నాలుగు కేసుల్లోనూ ప్రధానంగా శ్వాస సంబంధిత, నెలలు నిండకముందే జన్మించడం వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలుపగా, దానికి పరిష్కారానికి కావాల్సిన వెంటిలేటర్స్ సహా ఇతర సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువుల మరణాలు సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో డెలివరీలు చేయడంతోపాటు ఆ తర్వాత శిశువు పరిస్థితులపై కొద్దిరోజులు ఫాలోఅప్ కూడా చేయాలన్నారు. శిశువులకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యముగా చిన్నపిల్లలలో పుట్టగానే శ్వాస ఆడక పోవడం, శరీరం ఉష్ణోగ్రతల సక్రమంగా ఉండకపోవడము, పోషకాహారం లోపం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల మరణించిన నవజాత శిశువులకు సంబంధించిన నాలుగు కేసుల బాధితులతో మాట్లాడుతూ శిశువు అత్యవసర స్థితిలో ఆసుపత్రికి వెళ్ళినప్పుడు వారికి సరైన విధంగా ఆస్పత్రి సిబ్బంది స్పందించారా లేదా అని అడిగారు. శిశువుకు అతి అవసర పరిస్థితి ఏర్పడి ఆసుపత్రికి వెళ్ళిన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా? ఉంటే సరిగానే స్పందించారా? అనే విషయాలను బాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలి జిల్లాలో బాల్యవివాహాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాల్యవివాహాలు సంఘటనలు దృష్టికి వస్తే వెంటనే బాధ్యులపై( తల్లితండ్రులు, వివాహాన్ని జరిపించిన వారు) వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని బాలల సంరక్షణ విభాగానికి ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం వెనకాడ వద్దని, తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏడాది కాలంలో బాల్యవివాహాలకు సంబంధించిన సంఘటనల జాబితా తీసుకుని చర్యలను ప్రారంభించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, జిటిఏ సుపరిండెంట్ రంగారావు, గైనకాలజీ విభాగ నిపుణులు కిరణ్మయి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డి సి పి ఓ రాంబాబు, వైద్యధికారులు సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామింగ్ అధికారులు, మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం చేస్తే ఊరుకోం - బీసీ జాగృతి సేన



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని, ఏమాత్రం తగ్గించి అన్యాయం చేయాలని చూసిన ఊరుకునేది లేదని బీసీ జాగ్రత్తగా నాయకులు తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జడ్చర్ల మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన మండల నాయకుల సమావేశంలో మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్,మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు మాట్లాడుతూ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ను సమర్థించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల జనాభా లెక్కలను ఉద్దేశపూర్వకంగా తగ్గించి ఓసీల కల్పిత లెక్కలను 15 శాతం పైగా చూపించారని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓబీసీ మండల్ కమిషన్ చైర్మన్ బిందెశ్వరి ప్రసాద్ మండల్ 1980లో అప్పట్లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలోనే దేశవ్యాప్తంగా 52 శాతానికి పైగా బీసీ జనాభా ఉందని గణాంకాలతో సహా చూపారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తొలినాళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒకే రోజులో నిర్వహించిన సకలజనుల సర్వేలో బీసీల జనాభా 54శాతంకు పైగా ఉందని ప్రకటించిన విషయం బహిరంగమేనని తర్వాతి కాలంలో మరో 17 కులాలను కెసిఆర్ ప్రభుత్వం బీసీ జాబితాలో చేర్చిందని మైనార్టీ ముస్లింల గణన కల్పకుండానే తెలంగాణ రాష్ట్రంలో బీసీలు దాదాపు 60 శాతం ఉంటారని రాష్ట్ర ప్రభుత్వం 22 లక్షల మందికి పైగా బీసీల జనాభాను తగ్గించి చూపడం అన్యాయమని అన్నారు. 2018 ,2023 సంవత్సరాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తామన్న రేవంత్ రెడ్డి 24 సీట్లు కూడా కేటాయించకుండా బీసీలను దగా చేశారని, మరో మారు స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా రాజకీయంగా అణచి వేయడానికి కుట్ర పన్నారని మండిపడ్డారు. అధికార పార్టీలో ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందినమంత్రులు,ప్రజాప్రతినిధులు, బీసీ కమిషన్ చైర్మన్ చొరవ తీసుకొని సమగ్ర కుటుంబ సర్వే లోని బీసీల జనాభాను నిష్పక్షపాతంగా ప్రకటించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. బీసీల జీవితాలతో చెలగాటమాడితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయకుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులకు భీమరాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయినపల్లి గోపాల్, టౌన్ అధ్యక్షులు శివరాములు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల సహాయ కార్యదర్శి చెన్నయ్య, బహుజన నాయకులు శి3వశంకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా బారసా సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలు





**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని బారసా సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో అభిమానులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు, అంతకు ముందు పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వారి నివాసంలో కేక్ కట్ చేసి శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు కేటీఆర్ యువసేన మక్తల్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నరసింహ నాయుడు పుష్పగుచ్చం, శాలువాతో సన్మానిం చారు, మున్సిపాలిటీ మాజీ కౌన్సర్ ఎండీ .అన్వర్ హుసేన్,విష్ణువర్ధన్ రెడ్డి, బారసా పార్టీ సీనియర్ నాయకులు జుట్లశంకర్, కేటీఆర్ యువసేన సోషల్ మీడియా అధ్యక్షుడు యన్.బి నాయుడు, బారసా పార్టీ నాయకులు చిట్యాల మారుతి గౌడ్, ఎండీ .మన్నాన్,వన్నెకరి రాజు,ఎండీ .మైమూద్, శివారెడ్డి, జుట్ల. సాగర్, ఎండీ . సాదిక్,ఎండీ .గాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ స్థలం అమ్మకానికి పెట్టిన వెంచర్ నిర్వాహకులు

### - మాజీ యం.పి.పి సుధర్శన్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో వెల్జాల్ రోడ్డులో సర్వే నెంబర్ 13,11 లో మొత్తం 9-22 గుంటల భూమిలో "విజయ్ టౌన్ షిప్" పేరుతొ వెంచర్ చేయడం జరిగింది.వివరాలు ప్లాట్స్ మొత్తం162,ప్లాట్స్ ఏరియా28918, రోడ్డు ఏరియా13432, జీపీ ల్యాండ్ 3872 గజాలు.చొప్పున గ్రామపంచాయతీ తీర్మాణంలో అప్పటి గ్రామ సర్పంచ్ తేది 24-09-2014 రోజున వెంచర్కుపర్మిషన్ఇచ్చినట్లు గ్రామపంచాయతీ స్థలం10% వెల్జాల్ మెయిన్ రోడ్డు ఫెసింగ్ తో సంతకాలు చేసి వెంచర్ కు అనుమతి ఇవ్వడం జరిగింది. కాని వెంచర్ మొత్తం 9ఎకరాల 22 గుంటలు గ్రామపంచాయతీ 10% స్థలం దాదాపు 38 గుంటలు అంటే 4598 గజాల స్థలం రావలిసిన ఉండగా ఎమ్ మాతలాబు జరిగిందో తెల్వదు కాని 3872 గజాలు726 గజాలు తక్కువగా రిజిస్టర్ చేయడంతో పాటు పర్మిషన్ లో వెల్జాల్ మెయిన్ రోడ్డు లో చూయించిన 10% స్థలం కాకుండా ఇంకో స్థలం రిజిస్టర్ చేయడం జరిగింది ఎవరి ప్రొద్బలంతో జరిగింది దీనికి బాద్యులు ఎవరు???? 2023 లో ప్రభుత్వం మారిన గత కొద్ది రోజుల్లోనె పర్మిషన్ లో చూయించిన స్థలం విలువ ఇప్పుడు బహిరంగ మార్కెట్లో విలువ 50 లక్షల నుండి కోటి రూపాయలుఉంది దాన్ని కజేయాలనే ఉద్దేశంతో సదరు ప్లాట్స్ యజమాని గ్రామపంచాయతీ స్థలాన్ని అక్రమంగా పెనిషింగ్ వేసి మార్కెట్ లో అమ్మకానికి పెట్టడం జరిగింది. ఇన్నిరోజులు ఎవ్వరు కూడా ఆ స్థలం దగ్గరకు రాలేదు ఇప్పుడు కడిలు పాతి అమ్మకానికి పెట్టడం ఎంతవరకు సమంజసం దీని వెనక ఉన్న నాయకులు ఎవరు అనేది తెలాల్సి ఉందన్నారు.

## చైల్డ్ లేబర్ బలోపేతం పై సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్డీఓ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలో చైల్డ్ లేబర్ ఆక్ట్‌ని బలోపేతం చేయడం కోసం ఆర్డీవో సమక్షంలో జిల్లా సంక్షేమ అధికారి, జయ ఐజేఏం ఎన్జీవో వాళ్ళుతో కలిసి దీనిపైన చర్చించడం జరిగింది. ఇట్టి ప్రోగ్రాంలో ఐసిపిఎస్ డిపార్ట్మెంట్ తిరుపతయ్య,కవిత ఆర్డీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి ఎంపీపీ ఎన్నికల నిర్వహణ సామాగ్రి సరఫరాకు టెండర్లు ఆహ్వానం

### - అదనపు కలెక్టర్ దేవ సహాయం

**నాగర్‌కర్నూల్,మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో రాబోయే జడ్పిటిసి, ఎంపీపీ ఎన్నికలకు అవసరమైన సామగ్రి సరఫరా చేయడానికి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లుజిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్ కార్యనిర్వహణ అధికారి దేవ సహాయం మంగళవారం తెలిపారు. నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆమోదంతో ఎన్నికల నిర్వహణకు కావలసిన 52 రకాల సామాగ్రిని సరఫరా చేయుటకు ఆసక్తిగల బుక్ స్టోర్స్, స్టేషనరీ ఏజెన్సీలు టెండర్ దరఖాస్తు ఫాంలు ఈ నెల 6వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో మూడు సెట్లు సమర్పించాలని ఆయన ఒక ప్రకటన ద్వారా కోరారు.

## తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్స్ లో మెడల్ సాధించిన వారికి శాలువా కప్పి ప్రశంసించిన జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** కరీంనగర్ వేదికగా జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్లో నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఇద్దరికీ మెడల్స్ రావడం జరిగింది ఈ సందర్భంగా మంగళవారం ఎస్పీ కార్యాలయంలో వారిని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శాలువా లతో సత్కారించారు %ూాాజ% శివ కి 1500 మీటర్స్ మరియు 5%ఎఎ% రన్నింలో గోల్డ్ మెడల్ లావణ్య %బ్రూజ%కి 5%ఖవీ% రన్నింగ్ లో బ్రాంజ్ మెడల్ వచ్చినందుకు గాను వారికి శాలువా కప్పి ప్రశంసించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ,ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగన్ ఆర్ఎస్ఐ గౌస్ పాషా శివాజీ తో పాటు ప్లేయర్స్ పాల్గొన్నారు.

## అన్నిరాజకీయ పార్టీలతో ఎంపీడీఓ సమావేశం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ అధ్యక్షతన గత నవంబర్ 30వ, తేదీ నుండి మంగళవారం వరకు మండల వ్యాప్తంగా"286"ఓట్లు కొత్తగా వచ్చిన సందర్భంగా, ఆవిషయాన్ని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలుపుట కొరకు సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్రూ నాయక్, సూపరింటెండెంట్ గోవిందు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు రాజశేఖర్, నాయకులు ధర్పల్లి మచ్చేందర్, మరికంటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంచేలా చర్యలు చేపట్టాలి

**- ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి - ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**







**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం బికే లక్ష్మాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించి పాఠశాల విద్యార్థుల విద్యా సామర్థ్యాలను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పరీక్షించారు. పాఠశాలలో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, ప్రతిరోజు ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు హాజరవుతున్నారు అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వం మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం అందించాలని, ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచేలా, విద్యార్థులందరూ పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యల ం చేపట్టాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రాథమిక పరిక్రియలు, భాష నైపుణ్యాలను పెంపొందేలా చూడాలన్నారు. పాఠశాల లోని కిచెన్ పరిసరాలను, స్టోర్ రూమ్ను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు తయారుచేసిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తూ, విద్యార్థులకు సరిపడా ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే మహిళా సంఘాలకు మాత్రమే అవకాశం కల్పించాలని నాణ్యమైన గుడ్లను అందించాలన్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యార్థుల ఎదుగుదల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయుల సలహాలు పాటించి మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు .కలెక్టర్ వెంట అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర, పంచాయతీ సెక్రెటరీ రమ్య, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక : కన్వీనర్‌గా వడ్త్యావత్ రమేష్ నాయక్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముందస్తు సన్నాహక సమావేశాన్ని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. నూతన కమిటీ కన్వీనర్ గా వడ్త్యావత్ రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ,అధ్యక్షులుగా సభవట్ గోపాల్ నాయక్, గౌరవ అధ్యక్షులుగా గోవింద్ నాయక్, సమన్వయకర్తగా వడ్త్యావత్ శంకర్ నాయక్,చైతన్య చౌహాన్, కో కన్వీనర్ గా లోకేష్ నాయక్, ప్రధాన కార్యదర్శులుగా గాంగ్య నాయక్, రామచందర్ నాయక్, బిచ్యానాయక్, ఉపాధ్యక్షులుగా సంతోష్ నాయక్,శంకర్ చౌహాన్,మహేష్ నాయక్,వెంకట్ నాయక్,పాండు చౌహాన్, నారాయణ, ట్రెజరర్‌గా రాజు నాయక్, కార్యదర్శులుగా కిషన్ నాయక్, వైజాగ్ శంకర్ నాయక్,బాలకోటి,వెంకటేష్ నాయక్,పాల్యా రమేష్ నాయక్,కళ్యాణ్ నాయక్, సురేందర్ నాయక్,జైపాల్ నాయక్, నరేష్ నాయక్, శ్రీను నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాబోయే సేవాలాల్ జయంతినీ భోగ్, బండారో, మహా ర్యాలీ, సభ కార్యక్రమాలతో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్త్యావత్ రమేష్ నాయక్, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నాయక్,తిరుపతి భావోజీ, నాయకులు గోపాల్ నాయక్, గ్యాంగ్య నాయక్,శంకర్ నాయక్,సంతోష్ నాయక్,శంకర్ చౌహాన్,మహేష్ నాయక్,రామచందర్ నాయక్,కిషన్ నాయక్, రాజు నాయక్, బాలకోటి నాయక్,వెంకటేష్ నాయక్,వెంకట్ నాయక్,పాండు చౌహాన్,వైజాగ్ శంకర్,విజయ్ నాయక్,లక్ష్మణ్ నాయక్,గణేష్ నాయక్, నరేష్ నాయక్ పాల్గొన్నారు.

## యానిమల్ బర్త్ కేర్ సెంటర్ నిర్మాణ పనులు పరిశీలిన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలోని కురుమిద్ద రోడ్డులో జరుగుతున్న "యానిమల్ బర్త్ కేర్ సెంటర్ %ళ%ఏ బి సి%ర%" నిర్మాణ పనులను పుర కమిషనర్ మహమూద్ షేక్ మంగళవారం పరిశీలించారు. పట్టణ ప్రజలకు వీధి కుక్కల బెడద తగ్గించుటకు యానిమల్ బర్త్ కేర్ సెంటర్ ను నిర్మిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మద్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757